నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com



మనుస్మృతి - రాజ్యాంగంపై చర్చ గోష్టి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మనుస్మృతి - రాజ్యాంగం అనే అంశంపై కేవీపీఎస్, టీపీఎస్కే, ఎస్ఎఫ్ఐ, ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత అధ్యక్షతన చర్చ గోష్టి నిర్వహించారు. ఈ చర్చ గోష్టికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మహదుపట్టణంలో మనుస్మృతి పదాలను దహనం చేయడం జరిగిందన్నారు. నేటికీ 97 సంవత్సరాలు కావస్తుందని, మనుస్మృతి వల్ల దళితులు అవమానా లకు గురైనట్లు పేర్కొన్నారు. మెజార్టీ ప్రజలకు సర్వహక్కులు లేకుండా చేసిందని అన్నారు. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నేటికీ పెంచి పోషిస్తున్నది మణిధర్మ శాస్త్రం అన్నారు. అందుకే అంబేద్కర్ దహనం చేశారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఒక్కొక్క అంశాలను తొలగిస్తూ ఉందని, ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. మనుస్మృతి దళితులను ఊరికి బయట ఉంచింది, చదువు లేకుండా చేసింది, అంటరానితనాన్ని పెంచి పోషించింది అన్నారు. భారత రాజ్యాంగం అంటరా నితనాన్ని పూర్తిగా నిషేధించింది. విద్యా ఉద్యోగ రాజకీయాలలో అన్నారు. నాడు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అంగీకరించకుండా, మన జాతీయ జెండాను వ్యతిరేకించింది నాటి జన సంఘ ఆర్ఎస్ఎస్ అన్నారు. నేడు దేశభక్తులుగా చలామణి అవుతూ, సమస్యలపై ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తుంది బీజేపీ, కులమతాలతో సంబంధం లేకుండా భారతీయులుగా ఒక్కటిగా నిలబడి రాజ్యాంగ రక్షించు కోవాలని, రాజ్యాంగం లేకపోతే సామాజిక న్యాయం లేదని అన్నారు . ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య, టీపీఎస్కే జిల్లా కార్యదర్శి బీ కురుమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరి కంకణ బద్ధులై గ్రామ గ్రామాన మనస్మృతి, రాజ్యాం గానికి ఉన్న తేడాను యువతీ, యువకులకు వివరించాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న దుర్మార్గాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుక పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదివిష్ణు, శంకర్ రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, హనుమంతు , నందు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ నివాస గృహంలో బుధవారం అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల్లో అవగాహన కొరకు క్యాలెండర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలైన్ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి ,ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం చేయుత లాంటి పథకాలను పొందుపరిచినట్లు సొసైటీ ప్రతి నిధులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున మైనార్టీ ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ పథకం ప్రారంభించినందుకు కొత్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ మీడి యం పాఠశాలకు సొంత ప్రభుత్వ భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా, కార్యదర్శి మొహమ్మద్ యాకూబ్,, షేక్ మహేముద్, సోహెల్ ఖాన్ , కాంగ్రెస్ నాయకుడు ఉమెర్ జబివుల్ల తదితరులు పాల్గొన్నారు.

రబీకి సిద్ధం..



నవతెలంగాణ - బాలానగర్

బోరు బావుల కింద రబీ సాగుకు రైతులు అన్నీ సిద్ధం చేస్తున్నారు . ఈ సంవత్సరం వర్షాలు భారీగా పడడంతో చెరువులలో కుంటలో నీళ్ల పుష్కలంగా ఉండటంతో బోరు బావులలో నీటిమట్టం పెరగడంతో పాటు రైతులు బోరు బావుల కింద వ్యవసాయ సేద్యం చేస్తున్నారు . బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో బోరు బావుల కింద రైతులు రబీ పంటలను సాగుచేస్తున్నారు. వర్షాకాలం వరి పంటలు వడ్లు అమ్మక పోయినప్పటికీ రైతులు రబీ కోసం సిద్ధం చేస్తున్నారు .

మండల వ్యవసాయ శాఖ అధికారి వివరణ..



బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో రబీ కోసం బోరుబావుల కింద వ్యవసాయం చేస్తున్నారు. దాదాపు 4 వేలకు పైగా బోర్లు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి సుజాత తెలిపారు. ఈ సంవత్సరం పండినవరి ధాన్యాన్ని కొంతమంది రైతులు ప్రభుత్వానికే విక్రయించగా మరికొంతమంది రైతులు అమ్ముకున్నారు. కొంతమంది రైతులుపెట్టుబడి కూడా రాలేదని తెలిపినట్లు తెలిపారు.

రేపటి నుంచి జడ్చర్లలో అబ్దుల్లా ఉర్సు



నవ తెలంగాణ - మిడ్జిల్

ఈ నెల 27 నుంచి జడ్చర్ల పట్టణంలో హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్దిఖ్ చీస్తి, యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ దర్గా ఉత్సాహాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.ఈ నెల 27 న గుసులే షరిఫ్ 28 న గంధోత్సవం సందల్ సాయంత్రం 6:00 గంటలకు రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై గంజ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి కరెంట్ ఆఫీస్ రోడ్డు మీదుగా మదిన తులాం రోడ్డు నుంచి పేద్ద ఎత్తున దర్గా వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గంధం సమర్పించిన అనంతరం అన్నదానం ఉంటుందని దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ పేర్కొన్నారు. 29న దీపారాధన, 30న ఖత్మే ఖూరన్ కార్యక్రమలు జరుగుతాయన్నారు.ఈ ఉర్సు ఉత్సవాలకు జడ్చర్ల నియోజకవర్గం నుండే కాకుండా హైదరాబాద్, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పేద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. దర్గాలో ఆవరణలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్‌తో టీడీసీఏ భేటి

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



హైదరాబాద్ : అమెరికా (యూఎస్ఏ) క్రికెట్ బోర్డు చైర్మన్ పీసీకే వేణు రెడ్డితో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. అమెరికా జాతీయ జట్టులో తెలుగు క్రికెటర్లు, ముఖ్యంగా పాలమూరు జిల్లా మూలాలు కలిగిన ఆటగాళ్ల ప్రాతినిధ్యం ఉండటం ఎంతో సంతోషం. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లలో ఎంతో ప్రతిభ దాగి ఉంది. జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు అవకాశాలు దక్కటం లేదు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యూఎస్ క్రికెట్ బోర్డు ముందుకు రావాలని వేణును అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గ్రామీణ క్రికెటర్లను ప్రొత్సహించేందుకు టీడీసీఏ ముందుకు రావటం హర్షనీయం. సమాన అవకాశాలు, పారదర్శకతతోనే విజయాలు సాధ్యపడతాయి. టీడీసీఏకు అవసరమైన సహకారం అందించేందుకు ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా వేణు రెడ్డి తెలిపారు. ఈ ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా టీడీసీఏ కన్వీనర్ ఏ.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

భూములు పాయే..గూడు లేకపాయే..!

- పేదల భూముల్లో భవనాలు నిర్మించి.. మరిచిన పరిహారం
- ఎస్సీలు గిరిజనుల భూములే లక్ష్యంగా నిర్మాణాలు
- ఆందోళనలు చేస్తే అరెస్టులు చేస్తున్న వైనం
- ఆవేదనలో భూ నిర్వాసితులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వందల సంవత్సరాల నుంచి సాగు చేసకుంటున్న ఎస్సీ ,ఎస్టీ , బీసీ , మైనార్టీలకు చెందిన భూములను బలవంతంగా స్వాధీనం చేసుకొని పక్కాభవనాలను నిర్మిస్తున్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇస్తా మని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేస్తుంది. వనపర్తిలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను మెడికల్ నర్సింగ్ కళాశాలకు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలోని ఉయ్యాలవాడకు చెందిన దళితుల భూములను బలవంతంగా గుంజుకొని మెడికల్ కాలేజీని నిర్మించారు. భూ నిర్వాసితులకు అప్పట్లో పరిహారంతో పాటు రెండు పడకల గదుల నిర్మాణాన్ని చేసి ఇస్తామని చెప్పి ఇప్పుడు పాలకులు మాట మారుస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారంతో పాటు రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలో 100 సంవత్సరాలు నుండి గిరిజనులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను రైతుల నుండి బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. 86 '200 సర్వే నెంబర్లలో నూట డెబ్బై ఎకరాలను గిరిజనులు వరి మక్కా వేరుశనగ వంటి వంటలు సాగు చేసుకుని జీవనం సాగించేవారు. ఒక్కో రైతు నుంచి ఎకరం మొదలుకొని ఐదు ఎకరాల దాకా తీసుకున్న ప్రభుత్వం గిరిజనులకు ఐదు సెంట్లు పట్టా ఇచ్చింది. అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన ఐదు సెంట్ల భూమికి ఎన్ఓసి ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ధృవీకరణ పత్రము ఇవ్వలేదు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేదు. 1,081 కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం మహ బూబ్ నగర్ నాగర్ కర్నూల్ వెళ్లే రహదారి కి సమీపం లో ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దళితుల భూములను కలెక్టర్ మెడికల్ కళాశాల కోసం స్వాధీనం చేసుకున్నారు. 150 మంది రైతుల భూములు 50 గ్రాములు తీసుకొని అరకొర పరిహారం అందించారు. ప్రతి లబ్ధిదారునికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని అప్పట్లో ఎమ్మెల్యే మొదలుకొని మంత్రుల దాకా హామీలు ఇచ్చారు. కళాశాలకు భూములు స్వాధీనం చేసుకొని రెండేళు కావస్తున్న బాధిత రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.



బాధితుల అరణ్య రోదన..

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రాజెక్టులు ప్రభుత్వ నిర్మాణాల పేరా వేలాది ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులోనే అధికారిక లెక్కల ప్రకారం 28,000 ఎకరాలు చిన్న సన్నకారు రైతుల నుండి స్వాధీనం చేసుకున్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని అప్పట్లో సిపిఎం త పాటు అనేక ప్రజా సంఘాలు ఆందోళనలు చేశాయి . పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సైతం 24 వేల ఎకరాలు రైతుల నుంచి తీసుకున్నారు. వీరికి ప్రభుత్వ పరంగా ఎకరాకు రెండున్నర నుంచి 5 లక్షల మాత్రమే చెల్లించారు. ప్రధానంగా కరివేనా రిజర్వాయర్ ప్రారంభ సమయంలో అక్కడికి వచ్చిన సీఎం కేసీఆర్ భూమి కోల్పోయిన ప్రతి కుటుంబానికి నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల లో ఏది ఇప్పటివరకు అమలు కాలేదు. దీంతో కరివేనా ఉదండాపూర్ లక్ష్మీదేవి పల్లి తో పాటు వట్టెం భూ నిర్వాసితులు కోర్టుకెళ్లారు. రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోర్టులు తీర్పు చెప్పినప్పటికీ ఆ స్థాయిలో పాలకులు స్పందించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి ..



వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు మరికుంట, నాగవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 200,86 ల లో 200 కుటుంబాలు పైగా వంద సంవత్సరాల నుంచి 170 ఎకరాల భూములు సాగు చేస్తూ బతుకు తున్నారు. భూము లను అప్పటి ప్రభుత్వం రైతులతో ఒప్పందాలు చేసుకొని 1081 ప్లాట్లను రైతులకు ఇవ్వడం జరిగింది. అవి అమ్మ డానికి కొనడానికి ఉండే విధంగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తామని అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి ,కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. నేటి వరకు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ఓసీ ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి బాధిత రైతుల ప్లాట్లకు ఎన్ఓసీ ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసి, ఇండ్లు కట్టించాలి.

- ఎండీ జబ్బర్ , సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు.

ఏసు ప్రభువు బోధనలు భావితరాలకు అందించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఏసు ప్రభువు బోధించిన బోధనలు భావితరాలకు అందించాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని కల్వరీ యంబి చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి కె అరుణ కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం ఇవి ఏసు బోధనలు అని ఆయన చెప్పారు. గతంలో ఎన్నో విద్యాసంస్థలు ఈ యొక్క సంస్థ నుంచి గొప్పగా నిర్వహించి, ఎందరికో జ్ఞానం అందించారని, మళ్లీ మీరు ఈ పవిత్ర మైన క్రిస్మస్ పండుగ సందర్భంగా జ్ఞానాన్ని అందించేందుకు విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని తనవంతుగా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. నిజాం సంస్థానం లో నాడు ఏర్పడిన సెంట్ జార్జెస్ పాఠశాల విద్యార్థిగా అక్కడి ఫాస్టర్స్ అందించిన ప్రోత్సాహం, వారు అందించిన జ్ఞానం తోటి సమాజంలో ప్రజా జీవితంలో ఎలా ఉండాలని నాకు వారు అక్కడ నేర్పించారని అందుకే నేను మహబూబ్ నగర్ లో విద్యా వ్యవస్థ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాస్టర్ ఎస్ వరప్రసాద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శ్యామ్యుల్ , ఫాస్టర్స్ జాకబ్, డ్యానియల్ సుదీర్, మరియన్ , వరప్రసాద్, మహబూబ్ నగర్ పుర పాలక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు రాములు యాదవ్, మోయిస్ , ఫయాస్ , కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ..

జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్‌చార్జీ సీజె బెనహర్ ఇంటి వద్ద క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, క్రిస్మస్ కేక్ కట్ చేసి సీజె బెనహార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు.ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు వాడియాల, మున్నా నూర్ ,దోనూర్, వల్లభరావు పల్లి, కొత్తపల్లి, బోయిన్పల్లి ,వెలుగోముల, కొత్తూరు గ్రామాలలో క్రిస్మస్‌పండుగను ఘనంగా నిర్వహించారు, ఏసుక్రీస్తు జీవిత చరిత్రపై చిన్నారులు నాటిక ప్రద ర్శన చే శారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పాస్టర్లు జాన్ పాస్టర్, సువార్త రాజ్, పరిమళ రాజ్, దేవదాస్ నాయుడు, ఏసుక్రీస్తు పేద ప్రజల కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆ గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు వాడియాల గ్రా మంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు శుభా కాంక్షలు. అన్ని పండుగలు సాంప్రదాయంగా నిర్వహించుకోవాలని సూచించారు. బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌జ్యోతి ఆల్వాల్ రెడ్డి మిడ్జిల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మండలంలోని అన్ని గ్రామా లలోని క్రైస్త వులకు కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో సంఘ పెద్ద లు రాజా రత్నం, సంపత్ కుమార్, నెల్సన్, సుధా కర్, రుతమ్మ చంద్రకళ, వజ్ర, వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లి కార్జున రెడ్డి, సాయిలు, ఉస్మాన్, వెంకట సాగర్, రత్నమయ్య, ఆయా గ్రామాల సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.



మాదిగ మహా గర్జన పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - హన్వాడ

జనవరి 19న రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరిగే మాదిగ మహాగర్జనవిజయవంతం చేయాలనీ మండల పరిధిలోని బుద్ధరం టంకర గ్రామాలలో ఎం ఆర్ పీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దేలి జంబూలయ్య హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ చేయాలనీ అన్నారు. వర్గీకరణ చేపట్టిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో జరిగే స్కూటర్ ర్యాలీలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలనీ కోరారు. అనంతరం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కాలే నరేందర్, జిల్లా అధ్యక్షులు మెట్టు బాలకిష్టయ్య , మాజీ సర్పంచ్ చెన్నయ్యతదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

- కాంగ్రెస్ మండల నాయకులు విజయ్‌కుమార్



నవ తెలంగాణ - మిడ్జిల్

మొండి ఎల్లమ్మ మరణం కుటుంబానికి తీరనిలోటని , ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కాంగ్రెస్ మండల నాయకులు విజయకుమార్ చెప్పారు. మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన మొండి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఏడు రోజుల వ్యవధిలో తల్లితండ్రులను ఇద్దరినీ కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వాడియాల గ్రామంలో ఎవరూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడానికి విజయ కుమార్ సేవలను మరువలేనని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడ్యాల గ్రామ కాంగ్రెస్ పెద్దలు మాదారం మల్లయ్య, బొర్ర రవి,మాదారం బస్వ రాజ్, కొల రాము, గడ్డల సాయికుమార్, గడ్డల రమేష్, చంద్రమౌళి బాలస్వామి, తిరుపతయ్య, రామాచారి, గోస్కె నరేష్ ,గడ్డల శేఖర్,గజ్జల మహేష్, కొమ్ము వెంకటయ్య,గజ్జల ప్రేమ్,గడ్డల ఆంజనేయులు, చాకలి వెంక టయ్య, వచ్చిరాలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మైసమ్మ దేవాలయ చైర్మన్‌గా.. జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ చైర్మన్ గా జగన్మోహన్ రెడ్డితో పాటు 13డైరెక్టర్లు గురువారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, ఆలయ ఇన్‌చార్జీ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి , దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హాజరవుతారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాణస్వీకారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

మహా పడిపూజకు రావుల విరాళం



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే అయ్యప్ప మహపడిపూజకు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి లక్ష రూపాయులు విరాళం అందజేసినట్లు నందిమల్ల అశోక్ బుధవారం తెలిపారు. రావుల చంద్రశేఖరరెడ్డి ప్రతి మండల పూజకు ఆర్థిక సహకారం అందించడమే కాకుండా దేవాలయాభివృద్ధి కోసం ఎంపి నిధులు కేటాయించారన్నారు. అదేవిధంగా దేవాలయ ముఖద్వారం వారి తల్లి వెంకటపద్మమ్మ పేరిట నిర్మించారని అశోక్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నగేష్, గట్టువెంకన్న, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ, నందిమల్లఅశోక్, రంగం శ్రీను, సంద రమేష్, వెంకటేష్, పెండెం శ్రీను, బాలు నాయుడు గురుస్వాములు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీకి యత్నం

- ప్రతిఘటించడంతో దుండగుడి పరార్



నవతెలంగాణ -పెబ్బేరు

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీకి యత్నించిన దుండగుడిని ప్రతిఘటించడంతో పారిపోయిన ఘటన బుధవారం ఉదయం పెబ్బేరు పట్టణంలో చోటుచేసుకున్నది. మహిళా కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో ఉన్న పండ్ల చిన్న పెంటమ్మ ఉదయం తన పండ్ల బండిని సిద్ధం చేస్తుండగా మోటార్ సైకిల్ పై మంకీ క్యాపు ధరించి వచ్చిన దుండగుడు వెనక నుంచి ఆమె మెడలో ని బంగారు గొలుసు దొంగి లించేందుకు యత్నించగా ఆమె గొలుసుతో పాటు దుండగుడి చేతిని పట్టుకోవడంతో ఇద్దరి మధ్య పెనుగులాట జరగడంతో దుండగుడు తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. పెనుగులాటలో రెండు వరసలు ఉన్న బంగారు గొలుసు ఒక వరుస తెగిపోయినట్లు తెలిపారు.

తెలంగాణలో టీడీపీకి ఆదరణ తగ్గలే

- పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్



నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 22 సంవత్సరాల నుంచి అధికారంలో లేకపోయినా ప్రజల నుంచి ఆదరణ తగ్గలేదని టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్‌గౌడ్ అన్నారు. మండలంలోని కంచిరావుపల్లి, తోమాలపల్లి, ఏటిగడ్డ శాఖపురం గ్రామాల్లో బుధవారం ఆయన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీ బీసీ, బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావాలని గ్రామాల్లో ఉత్సాహంగా సభ్యత్వాలు తీసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో తప్పకుండా అధికారంలోకి వచ్చి ప్రజలకి సంక్షేమ పథకాలను తెలుగుదేశం పార్టీ అందిస్తుందన్నారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పన, ఎన్టీఆర్ ట్రస్ట్ ఎడ్యుకేషన్ తరుపున నాణ్యమైన విద్యను అందించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందన్నారు. కార్యకర్తలు పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజ్, తెలుగు భీసన్న తదితరులు పాలొన్నారు.

మంద జగన్నాథం రావుల పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి

నాగర్ కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్.జగన్నాథం అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ. వెంకట్ కుమార్, కుమారుడు శ్రీనాథ్ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పీహెచ్‌డీ అందుకున్న వనపర్తివాసి

నవతెలంగాణ-వనపర్తి



హైదరాబాద్‌లోని నల్లనరసింహారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వనపర్తికి చెందిన ఐందాల ప్రశాంతికి ఉస్మాని యా యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) అందుకున్నారు. ఏమిషన్ లెర్నింగ్ ఫ్రేం అండ్ ఆల్గరిథమ్స్ ఫర్‌ఎనోమలి డిటక్షన్ టూవర్డ్స్ నెట్‌వర్క్ సెక్యూరిటీ అనే అంశంపై ఆమె హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఆర్. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధన చేసింది. డాక్టరేట్ పట్టా పొందిన ప్రశాంతిని ఆమె చదివిన విద్యాసంస్థల యజమానులు రాజ వర్ధన్ రెడ్డి, గులాం హుస్సేన్, పి జగదీశ్వర్ అభినందించారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి

నవతెలంగాణ- మిడ్జిల్

భారతదేశానికి రాజకీయాలకతీతంగా ఎంతో సేవ చేసిన గొప్ప వ్యక్తి, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతిరూపం అటల్ బిహారి వాజ్ పేయి అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వసతి గృహం విద్యార్థులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశ ప్రజలకు సూపరిపాలను అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్‌పేయి దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యుగపురుషుడని అన్నారు. భారతదేశ రాజకీయాలలో అంటరాని పార్టీ గా భారతీయ జనతా పార్టీ ని చూసిన సందర్భంలో దేశంలో సంకీర్ణ యుగానికి సుస్థిరపాలన అందించవచ్చని వారి నేతృత్వంలో అనేక మంది పార్టీల యొక్క కలయిక తో ఒక సుస్థిర ప్రభుత్వాన్ని అందించిన గొప్ప నాయకుడు వాజ్ పేయి అని పేర్కొన్నారు. దేశంలో 2 ఎంపీ ల నుండి ప్రారంభమై నేడు దేశంలో అతి పెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ విస్తరించిందంటే ఆనాడు వాజ్‌పేయి వేసిన మార్గమే ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, చంద్రశేఖర్, వడ్డే శేఖర్ , శ్రీకాంత్, వడ్డే నవీన్, వెంకటేష్, సతీష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామపంచాయతీ రాచూరు తండాకు చెందిన మూడవత్ రవి నాయక్ మంగళవారం ఉరువేసుకొని మృతి చెందాడు. రవి నాయక్ కుటుంబాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం పరామర్శించి ఓదార్చారు. అంతకుముందు రవి నాయక్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రవి నాయక్ కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ తదితరులున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి గ్రామపంచాయతీలో మంగలి బుచ్చయ్య మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శ్రీరాములు, ఖదీర్, నారాయణరెడ్డి, సురేందర్, శేఖర్ గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చీల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- వేడుకల్లో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత మండలాలోని అన్ని గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్లు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు యేసు సందేశం వినిపించారు. ఆత్మకూరు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీ బెత్లహేము చర్చిలో పాస్టర్ జెర్మియా ఆధ్వర్యంలో క్రీస్తు బోధనలు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

అమరచింతలో పట్టణంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై కేక్‌కట్ చేసి క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ అన్ని మత గ్రంథాలు ఒకటే సారాంశాన్ని తెలుపుతాయని, ఎదుటివారు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని, అందరితో సోదర భావం కలిగి ఉండాలని సూచిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ చర్చి పాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పెబ్బేరు మండలంలోని బునదిపూర్, శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ పాల్గొని క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తాటిపాముల గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు వీరం రాజశేఖర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ గోవిందమ్మ, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లేష్ యాదవ్, తిరుపతయ్య యాదవ్, శ్యామ్, డీలర్ ఎల్లస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూరులో..



పెబ్బేరు మండలంలో..

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండలం రేమద్దుల గ్రామంలో బుధవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలను ఆయన మండల కార్యదర్శి ఎం.బాల్య నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జి.వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. కేరళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీపీఎం ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందన్నారు. సామాజిక వర్గాలకు ఇండ్లు నిర్మాణానికి రూ.10లక్షలు ప్రభుత్వం ప్రకటించిందని వారు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి సంవత్సరం గడిచినా ఒక పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. దాని ఫలితంగానే ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు సామాజిక వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు . ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఎం మండల కార్యదర్శి ఎం. బాల్యనాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు . ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇస్తామని ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారని అర్హత గల ప్రతి ఒక్కరికి ఇండ్లు, పింఛన్, రేషన్ కార్డు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు జి.వెంకటయ్య, కే.వెంకటయ్య, ఎం.వెంకటయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామంలో 1200 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ ఇండ్లు ఇవ్వాలని, గ్రామంలో డ్రైనేజీ. రోడ్ల సమస్యలను పరిష్కరించాలని, ఉన్నత పాఠశాల పెండింగ్‌లో ఉన్న బిల్డింగ్‌ను పూర్తి చేయాలంటూ నాలుగు రోజులు పాటు దీక్షలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు భగత్, ఎండీ.ఖాజా, మల్లేష్, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, ఏ.బిచ్చన్న, కే.ప్రసాద్, తిరుపతి రావు, నిరంజన్, ఆర్.శంకర్ , శివకుమార్, భాస్కర్ గౌడ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న జబ్బార్

ముగిసిన డీపీఎల్ సీజన్ 3 టోర్నమెంట్

- విజేతలకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ-ధరూర్

గద్వాల్ నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ పర్వదినం పురస్కరించుకొని జరిగినటువంటి డిపిఎల్ సీజన్- 3 క్రికెట్ టోర్నమెంట్లో ఆర్జీడీఎస్ మొదటి బహుమతి సాధించగా రెండో బహుమతిగా రేజింగ్ స్టార్ నిలిచాయి. టోర్నమెంట్‌కు మొదటి రెండవ బహుమతులుగా డిఆర్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుదర్శన్ రెడ్డి వైస్ ఎంపీపీ ధరూర్ మండలం 30 వేల రూపాయలు రెండవ బహుమతి మండల 20 వేల రూపాయలు బహుమతులు అందించగా, మొదటి రెండవ బహుమతి షీల్డు సంజీవ్ స్మార్ట్ స్పాన్సర్ చేశాడు. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్ మాన్, మాన్ ఆఫ్ ద సిరీస్ బహుమతులను కాంగ్రెస్ గద్వాల్ తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి స్పాన్సర్ చేశాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో మండల స్థాయి వేదికగా నిర్వహించిన డిపిఎల్ సీజన్ 3 ద్వారా నూతన క్రీడాకారులను వెలుగులోకి తెచ్చే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో నిర్వహించాలని అందుకు మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ డి.రవి, రాజు, రవి, పరుశ, మార్క్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని శేరీ అప్పారెడ్డి పల్లి గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచి నీటి శుద్ధి కేంద్రాన్ని బుధవారం కల్వకుర్తి మాజీ ఎంఎల్ఏ చల్లా వంశిచంద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ కలుషిత నీరు తాగి అనారోగ్య పాలు కాకుండా శుద్ధి చేసిన సురక్షితమైన నీరు తాగి ఆరోగ్యంగా ఉండాలని కోరారు . ప్రజలు అందరూ తమ చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, ప్లాంట్ రూం ధాత చల్లా రాంరెడ్డి దంపతులు కోలుకులపల్లీ మాజీ సర్పంచ్ బట్టు కిషన్ రెడ్డి, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ రమేష్ , అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస రావు, ముజీబ్, తిరుమలనాయుడు సంతోష్, రాం రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

బాలల మనోవికాసానికి వేదిక బాలోత్సవం

- రెండు రోజులు జిల్లా కేంద్రంలో బాలల పండుగ
- పిల్లల మర్రి బాలోత్సవ అధ్యక్షుడు బి.జనార్దన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ప్రతిభ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పిల్లల సర్వోముఖ అభివృద్ధికి మనోవికాసానికి వేదికగా బాలోత్సవం నిలుస్తుందని పిల్లల మర్రి బాలోత్సవ అధ్యక్షుడు బి.జనార్దన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ప్రతిభ అన్నారు. బుధవారం స్థానిక సుశ్రుత ప్రజా వైద్యశాలలో వారు విలేకరులతో మాట్లాడుతూ నిత్యం చదువుల్లో తలముక్కలవుతున్న విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించడం కూడా అంతే అవసరమన్నారు. అందులో భాగంగా ఈనెల 27, 28 తేదీల్లో జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో పిల్లల పండుగ పిల్లల బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ బాలోత్సవంలో అకాడమిక్ కల్చర్‌లో భాగంగా 46 రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ఐదువేల మంది విద్యార్థులకు పైగా పాల్గొనే అవకాశం ఉన్నట్లు కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి వీరాంజనేయులు తెలిపారు. ఈ భాలోత్సవానికి విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి ప్రమోద్ కుమార్, సభ్యులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చిక్కు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం యాదగిరి పేరిట మంజూరైన రూ. 19 వేల సీఎం సహాయని చెక్కును బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య రక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఆంజనేయులు, అనిల్ కుమార్, విజయ్ రాథోడ్, రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఫోటో. సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే.

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గొంగళ్ల

నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో ప్రభుదాస్, యేసు, జావిదు గృహప్రవేశ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చి బాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరామ్ నాయుడు, నాయకులు శ్రీనివాస్‌యాదవ్ , వెంకట్రాములు, వాసు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

ఆలయ అభివృద్ధికి సహకారం

• అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ పేట అభయ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్, రాచాలపల్లి మాజీ సర్పంచ్ సత్యం రెడ్డిలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపి నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ గోవింద్ శ్రీనివాస్ యాదవ్, దార బంగారయ్య, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, కంటం రాములు, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఎమ్మెల్యే అనుచరులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి



నవతెలంగాణ- వెల్దండ

రైతాంగ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని రాష్ట్ర బీజేపీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి, బీసీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో ఆచారి మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు మట్ట పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఏర్పాటు చేసిన భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి విగ్రహాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాజ్పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి, మాజీ సర్పంచ్ శారదమ్మ , నాయకులు రాంచంద్రా రెడ్డి , హరిప్రసాద్ , తాటి కొండ కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణ గౌడ్, జంగయ్య యాదవ్, శ్రీనివాస్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

కుప్పగండ్లలో రక్తదాన శిబిరం

లయన్స్ క్లబ్ ఆమనగల్ ,రెడ్ క్రాస్ సొసైటీ క్యాంప్ చైర్మన్ మట్ట మదన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో అటల్ బిహారీ శతజయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ యువకులతో పాటు ఇతర ప్రాంతాల యువతీ యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ,

కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇండ్లు

• సోషల్ మీడియా ఇన్‌చార్జి దేవరశెట్టి మహేష్

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ పాలనలోనే బడుగు, బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి దేవరశెట్టి మహేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో మున్సిపల్ అధికారి ఎల్లయ్యతో కలిసి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మహేష్ తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేపట్టి అర్హులైన ప్రతి కుటుంబానికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత, రవి, నాయకులు తాళ్ళ శేఖర్, బాలయ్య, రమణమ్మ, మున్సిపల్ సిబ్బంది మోయిన్, బాబా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా.. మద్యం పార్టీలు జరిపితే కఠిన చర్యలు

• ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్
• నూతన సంవత్సర వేడుకలకు అనుమతులు తప్పనిసరి

నవతెలంగాణ-ఆమనగల్

అనుమతులు లేకుండా మద్యం పార్టీలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ అన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధ వారం అమనగల్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు (ఈవెంట్స్) జరుపుకునే వారు ముందుగానే ఎక్సైజ్ అధికారుల నుంచి అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు లేకుండా జరుపు కునే వేడుకలలో మద్యం వాడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు ఉంటాయని వివరించారు. దాబాలలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మద్యం సిట్టింగ్ లకు అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఎక్సైజ్ పరిధిలోని ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్ హాల్స్, ఫామ్ హౌస్, రిసార్ట్స్ లలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు పర్మిషన్లను తప్పక తీసుకోవాలని సూచించారు. అందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా అనుమతులు లేకుండా మద్యం పార్టీలు జరిపినా, గుడుంబా, నాటు సారా, బెల్లం, పట్టిక లాంటివి విక్ర యాలు జరిపిన, నిల్వ ఉంచిన సమాచారాన్ని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం దృష్టికి తేవాలని ఆయన చెప్పుకొచ్చారు. అందుకోసం 8712658742, 9000571671 నెంబర్‌లకు ఫోన్ చేయాలని ఎక్సైజ్ సీఐ వివరించారు. సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంటాయని అయన పేర్కొన్నారు.

సీఎల్ శ్రీనివాస్‌యాదవ్‌కు పరామర్శ

నవతెలంగాణ-తలకొండపల్లి

మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చీపిరి జంగయ్య వారం రోజుల క్రితం మతి చెందిన విషయం విధితమే.ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు కానుగుల వెంకటయ్య, పిప్పళ్ళ శివశంకర్, జె.పెంటయ్య, టి.పోచయ్య వెల్జాల గ్రామంలోని తమ నివాసంలోని శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించారు. అనంతరం మృతుడు చీపిరి జంగయ్య యాదవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీలో ముగ్గురికి చోటు

నవ తెలంగాణ -కల్వకుర్తి

ఇటీవల జరిగిన నాగర్‌కర్నూల్ టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభల సందర్భంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో కల్వకుర్తి మండలానికి చెందిన ముగ్గురికి చోటు లభించింది. జిల్లా కోశాధికారిగా జె. బాల్ రాజు, జిల్లా కార్యదర్శిగా నెహ్రూ ప్రసాద్, జిల్లా మహిళా కార్యదర్శిగా శశికళ దేవి నియమితులయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా నూతన కోశాధికారి జె. బాల్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తున్న సంఘం టీఎస్ యూటీఎఫ్ అన్నారు. నిబద్ధతగల అభ్యుదయ ఉపాధ్యాయ ఉద్యమంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దాని ద్వారానే విద్యారంగం బాగుపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా బాగుపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నుంచి జిల్లా కమిటీకి ఎంపికైన సభ్యులను కల్వకుర్తి మండల కమిటీ తరపున ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రసన్న , కోశాధికారి సత్యనారాయణ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

• చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు
• ఏసు సందేశం వినిపించిన పాస్టర్లు
• అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
• క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



తిమ్మాజిపేటలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



తిమ్మాజిపేటలో ఏసు సందేశం వినిపిస్తున్న పాస్టర్

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలో వివిధ గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో జరపుకొన్నారు. ఈ సందర్భంగా మండలతో పాటు, గుమ్మకొండ, మారేపల్లి, బుద్ధసముద్రం, మరికల్ తదితరు గ్రామాల్లో క్రైస్తవులు చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఉన్న హెబ్రోలీషాలేం చర్చిలో పాస్టర్ ఏసు జన్మదిన కేకును కట్ చేసి భక్తులకు సందేశం అందించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని సమాజ అందరూ పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు కరుణ ప్రేమ క్షమా సహనం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళి సత్యం మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ దేవదాసు సంఘస్తులు దానం బాలరాజు జీవన్ రవి ప్రసాద్ వరుణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ మండలంలో...

తాడూర్ : మండల కేంద్రంతో పాటు యాదిరెడ్డిపల్లి , అంతారం, చల్ల తిరుమలాపురం, ఇంద్రకల్ తదితర గ్రామాల బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయా గ్రామాలలో చర్చిలను అందంగా అలంకరించారు. పాస్టర్లు బుచ్చయ్య సామెల్ ప్రత్యేక ప్రార్థన చేసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం తాడూరు మండల కేంద్రంలో చిన్నారులకు వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి మండలంలో..

తెలకపల్లి : మండలంలో క్రైస్తువులు బుధవారం క్రిస్మను ఘనంగా జరుపుకొన్నారు. మండలకేంద్రంలోని వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండల మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు వివిధ పార్టీల నాయకులు క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు మానవాళికి తన ప్రాణాన్ని అర్పించి తిరిగి సజీవునిగా లేచిన దేవుడని ఆయన పుట్టుక ప్రపంచం మొత్తం వేడుకలు జరుపుకుంటారని క్రీస్తు చూపించిన ప్రేమ బాటలో అందరూ నడవాలని పాస్టర్స్ కోరారు. అనంతరం చిన్నపిల్లలలు యేసు పుట్టుకలోని పరమార్థాన్ని డాన్స్ ద్వారా తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ: మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల గ్రామంలోని ఎంబి బేత్లెం చర్చి లో సంఘ కాపరి పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో యేసు క్రీస్తు జనన విధం గురించి బైబిల్ లోనీ వాక్యము సారంగా బోధించారు. వెల్దండ చర్చిలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు శ్యామ్‌సన్, పీటర్, మున్న, దావీదు, యాదగిరి, రవి కుమార్, ప్రసాద్, డేవిడ్, పవిత్ర కుమార్, ప్రభు కిరణ్, ప్రశాంత్‌రాజ్, తేజ, మణెమ్మ, సంధ్య, వెంకటమ్మ బాల కిస్టమ్మ మీనా తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ మండలంలో..

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు, యువతులు, మహిళలు, యువకులు చేసిన క్రిస్మస్ నృత్యాలు, బతుకమ్మలు, కోలాటాలు పలువురు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో క్రీస్తు జన్మదినం.. క్రీస్తు ప్రేమ.. జాలి.. దయా.. కరుణ కలిగి జీవించాలని సమస్త మానవాళికి ఆదర్శంగా నిలిచిన క్రీస్తు చరిత్ర సంక్షిప్తంగా వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరు ప్రేమ కలిగి దయాగుణంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని కల్వకోల్, మరికల్ తదితర గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుక ఘనంగా జరుపుకొన్నారు. మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలోని చర్చిలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, పాస్టర్ భాస్కర్, సంఘ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిసిమెలిసి ఒకరికి ఒకరు సహాయంగా నిలుస్తూ అందరి పండుగలను జరుపుకోవాలన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ డి.రాధ బాలస్వామి, మాజీ ఎంపిటిసి డి.రవికుమార్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు డి.లక్ష్మి కాంతం, పాస్టర్ డి.భాస్కర్, సంఘం అధ్యక్షుడు డి.యేసు, ఉపాధ్యక్షులు డి.విజయ్, సెక్రటరీలు వి.దర్శన్, వి. రమేష్ బాబు, కోశాధికారి డి.భాస్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



తాడూరులో కేక్ కట్ చేస్తున్న మత పెద్దలు



తాడూరులో ప్రార్థనలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు



తెలకపల్లిలో ఏసు సందేశం వినిపిస్తున్న పాస్టర్



ఊర్కొండలో యువతుల నృత్యాలు



వెల్దండ మండలంలో...



పెద్దకొత్తపల్లి మండలంలో...

ఎంఎస్‌ఎంఈ పాలసీ..

స్టడీ కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలు పాలసీ 2024 - స్టడీ కమిటీ సభ్యునిగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఎంపికయ్యారు. బీసీలు (వెనకబడిన వర్గాలు) సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేయడంతో పాటు బీసీలకు పారిశ్రామిక వేత్తలుగా అవకాశాలు కల్పించి, వారిని అభివృద్ధి పథంలో నడిపించడంలో భాగంగా ఎమ్మెస్ఎంఈ పాలసీ 2024 స్టడీ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఇందులో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు ఇతర సభ్యులుగా రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో పాటు బీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ , బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , రిటైర్డ్ ఐఏఎస్ లు చిరంజీవులు, ప్రభాకర్, దినకర బాబు ఇతర సభ్యులు చుక్కా కొండయ్య, అలోక్ కుమార్, మల్లయ్య బాబు లతో కలిపి మొత్తం 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానంగా బీసీలు పరిశ్రమలను స్థాపించడంలో వెనుకబడటంతో..కమిటీ వేసి బీసీలు ఎక్కువ సంఖ్యలో చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేలా వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందజేస్తూ తగిన సౌకర్యాలు కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే కమిటీ ఏర్పాటులో ముఖ్య ఉద్దేశమని, ఈ కమిటీ ఈ అంశాలు అన్నింటి పైనా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభు త్వానికి నివేదిక సమర్పిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే తనను కమిటీలో సభ్యునిగా ప్రకటించిన సీఎం రేవంత్ తో పాటు మంత్రులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

మానవ మునగడకు 'మనుస్మృతి' ప్రమాదం

- కరపత్రాలను దహనం చేసిన దళిత సంఘాల నాయకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మానవ మనుగడకు పెని ప్రమాదం సృష్టించిన మనుస్మృతి గ్రంథంలో ఆనాటి కాలంలో ఏర్పాటు చేసిన నిచ్చెన మెట్ల వ్యవస్థను సమాజాన్ని వివిధ వర్గాలుగా నాలుగు వర్ణాలుగా బ్రాహ్మణ , క్షత్రియ , వైశ్య , శూద్రులు అనే నాలుగు వర్ణాలుగా చిత్రీకరించి ఆనాటి కాలంలో దళితులను శూద్రులుగా విభజన చేసి వారి హక్కులను కాల రాసిన మనుస్మృతి గ్రంథాలు, వాటి పత్రాలని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కరపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థ పుట్టుకకు అంట రానితనానికి మొదటి మెట్టు మనుస్మృతి గ్రంథమే అని ఆరోపించారు. ఈ గ్రంథం ఆధారంగానే నేటికీ దళితులు వివక్షత గురవుతూ దేవాలయాల్లో ప్రవేశాలు నిరాకరణ కూడా ఈ నాలుగు వర్ణాల్లో భాగమని పేర్కొన్నారు. ఈ గ్రంథం అమలులో ఉన్నన్ని రోజులు వివక్షత అంటరానితనం, దురాచారాలు అమల్లో ఉన్న సందర్భంగా ఈ గ్రంథం మానవ మనుగడకు పెను ప్రమా దమని ఆనాడు బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఈ పత్రాలను దహనం చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గం శ్రీనివాస్ , ఆర్ దశరథ్, అశోక్ , భరత్ , బలరాం , పరశురాం , రాజు, శివలింగప్ప పాల్గొన్నారు.

మంత్రి ప్రకటన పట్ల హర్షం

- వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్‌గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో భాగంగా త్వరలో సంక్రాంతి తర్వాత ఇవ్వబోయే ఇంద్ర మహిళలు వికలాంగులకు మొదటి ప్రధాన్యత ఇస్తున్నట్లు పంచాయతీ రాజ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం పట్ల వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీజ్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు , బలహీన వర్గాల పార్టీ గతం నుంచి కూడా వికలాంగుల పట్ల ఎంతో సదాభిప్రాయంతో ఉంటూ వికలాంగుల అభివృద్ధికి ఎంతో తోడ్పడిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. 2014లో వికలాంగులను 14 రకాలుగా గుర్తించి ఏడు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇల్లు లేని దివ్యంగులకు అందరికీ ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు.

పశుసంపద వృద్ధి చెందాలి

- డా. వీ.రోహిత



పశు సంపద మరింత వృద్ధి చెంది, తద్వారా రైతుల ఆదాయం పెరిగి ఆర్థిక వృద్ధి చెందేలా,ఇబ్బందులు తలెత్తకుండా పశువైద్యశాల ఆధ్వర్యంలో అన్ని చర్య లు చేపడుతు న్నామని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా..వి. రోహిత బుధవారం నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్యూలో పలు విషయాలను వివరించారు.

నవ తెలంగాణ : మండలంలో పశువులు, మేకలు ఎన్ని ..? పశు వైద్యశాలలు ఎన్ని..?

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ : పశువులు, గేదెలు, ఆవులు కలిపి పదమూడు వేల ఏడు వందల డెబ్బై ఒకటి ,గొర్రెలు, మేకలు కలిపి రెండు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ఎనభై నాలుగు కేంద్రాలు ఉన్నాయి. మక్తల్‌తో కలుపాకొని మొత్తం ఏడు కేంద్రాలు ఉన్నాయి. మక్తల్ ,కర్ని కాచ్వార్ ,బొందలకుంట ,గుడిగండ్ల , ముష్టిపల్లి, జక్లేర్.

నవ తెలంగాణ : సిబ్బంది, మాత్రల కొరత ఉందా..?

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ : మక్తల్ ఆసుపత్రికి ఏడీ డాక్టర్ లేనందున డిప్యూటేషన్ పై జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పని చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. మొత్తం మక్తల్ మండలంలో ఏడు పోస్టులు ఖాళీ ఉన్నాయి. కానీ ఈ పరిస్థితి అధిగమిస్తున్నాం. మాత్రలు, మందులు ప్రభుత్వం అందజేస్తుంది. అడిగిన ప్రతీ రైతుకు మందులు ఇస్తున్నాం. మందులు అందుబాటులో ఉన్నాయి.

నవ తెలంగాణ : నట్టల నివారణ మందులు అందుబాటులో ఉన్నాయా..?

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ : గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ కోసం మందులు అందుబాటులో ఉన్నాయి.

రైస్‌మిల్ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రంలోని ఉరుకుందు స్వామి రైస్ మిల్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రైస్ మిల్ యజమాని అంబుష్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ మురళి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామకృష్ణారెడ్డి, నాయకులు మోహన్ గౌడ్ రాజాప్ప గౌడ్ రామకృష్ణ నాయుడు, రాజప్ప, సంతోష్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు డైరీలను ముద్రించడం అభినందనీయం

- ఎం.ఎం. కిరవాణి



నవతెలంగాణ - నారాయణపేట

హైదరాబాద్ బుక్ ఫేర్ లో నారాయణపేట శక్తి పీఠం తరఫున ఏర్పాటు చేసిన స్టాల్‌ను బుధవారం ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఎం.ఎం.కిరవాణి సందర్శించారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో ముద్రింప బడిన నూతన సంవత్సర తెలుగు డైరీలను ఎం ఎం కీరవాణి శక్తి పీఠం స్టాల్ లో కొనుగోలు చేసినట్లు బుక్ ఫేర్ నిర్వాహకులు తెలిపారు. మన సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా తిథులతో, పంచాంగ వివరాలు, మన హిందూ పండుగల వివరాలతో కూడిన తెలుగు డైరీని ముద్రించడం అభినందనీయమని స్టాల్ నిర్వాహకులను ఎంఎం కిరవాణి అభినందించారు.

రోజురోజుకు పెరుగుతున్న..

నిత్యావసర సరుకుల ధరలు

- మంచినూనె, పిండి ధరలు పైపైకీ
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందుల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు





నవ తెలంగాణ - ఊట్కూర్

రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. మంచి నూనె ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. చికెన్ , మటన్ కూరలు బిర్యానీతో పాటు నిత్యం చేసుకుని కూరగాయలు, పప్పు తదితర వంటకాలు చేయాలంటే మంచి నూనె తప్పనిసరి. ప్రతి కుటుంబం ప్రతి నిత్యం మంచి నూనెను వినియోగించుకుంటారు. ఏకంగా నూనె ధరలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో ఆర్థిక భారం ఎక్కువైందని సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరిగినప్పటికీ చేసేదేమీ లేక మంచి నూనెను కొనుగోలు చేసే పరిస్థితి నెలకొన్నది . ఏ వంట చేసినా మంచి నూనె అవసరం ఉన్నందున తప్పనిసరి పరిస్థితుల్లో ఎంత ధర పెరిగిన వినియోగదారులు కొనుగోలు చేస్తారని భావనతో నూనె కంపెనీలు ధరలు పెంచుతున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం గోల్డ్ డ్రాప్ మంచి నూనె లీటర్ ప్యాకెట్ రూ .115 నుంచి రూ.118 ఉండేది. ప్రస్తుతం లీటర్ ప్యాకెట్ రూ. 145 నుంచి రూ. 147లు పలుకుతోంది. పామ్‌ఆయిల్ లీటర్ మంచి నూనె రూ. 120 నుంచి దాదాపు రూ.135 లు మార్కెట్లో లభిస్తుంది. దీంతో రెండు నెలల నుంచి దాదాపు రూ.30లు పెరుగడంతో సామాన్య ,మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసే పరిస్థితి దాపురించింది. దీనికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని సామాన్య, మధ్యతరగతి వాపోతున్నారు.

పెరిగిపోతున్న పిండి ధరలు..

రోజురోజుకు గోధుమ, శెనగపిండి ధరలు పెరగడంతో సామాన్య ప్రజలకు అలాగే హోటల్ వినియోగదారులకు భారంగా మారింది. గత రెండు నెలల క్రితం దాదాపు శెనగపిండి కేజీ రూ.75నుంచి రూ.80లు ఉండేది. ప్రస్తుతం కేజీ శనగపిండి రూ.95 నుంచి రూ.125లు పలుకుతోంది. గోధుమపిండి గతంలో రూ. 35ల కేజీ లభించేది. ప్రస్తుతం రూ. 40లు, కేజీ గోధుమ పిండి గత మూడు నెలలు క్రితం చపాతి పిండి కేజీ రూ .40లు ఉండగా ప్రస్తుతం రూ. 50ల నుంచి రూ.60 లభిస్తుందని వినియోగదారులు పేర్కొంటున్నారు. చాయ్ పత్తి కేజీ గత మూడు నెలల క్రితం రూ. 310 ప్రస్తుతం కేజీ చరపతి రూ.345లు, చక్కెర గత మూడు నెలల క్రితం రూ. 38లు ఉండగా ప్రస్తుతం కేజీ రూ.42లు ధర పలుకుతోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. శనగపిండి , గో ధుమ ,మంచినూనెధరలు పెరగడంతో ఆర్థిక భారంతో పలు ఇబ్బందులు పడుతున్నట్లు సామాన్య ప్రజలు, హోటల్ నిర్వాహకులు వాపోతున్నారు. ఏది ఏమైనా పెరిగిపోతున్న నిత్యావసర వస్తూవుల ధరలను ప్రభుత్వం, పాలకులు పట్టించుకోకపోవడంతో ధరలు పెరిగిపోతున్నాయని సా మాన్య పేదప్రజలు,హోటళ్ల యజమానులు పేర్కొంటున్నారు.

రూ.500లు దొరికేది కష్టం..

ఉదయం 5 ఐదు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కష్టపడిన రూ.500 సంపాదించేది కష్టం మారిందని హోటల్ యజమానులు పేర్కొంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చేసేదేమీ లేక హోటల్‌ను నడిపే పరిస్థితి నెలకొంది. హోటల్లో స్వయంగా యజమానులు పని చేస్తే రూ. 500 దొరికేది కష్టంగా మారిందని హోటల్ యజమానులు సిద్ధప్ప, ఆరీఫ్‌లు తెలిపారు.

ధరలు తగ్గితే లాభం..

మంచి నూనె , గోధుమ ,శనగ పిండి , చాయ్‌పత్త ధరలు తగ్గితినే చేసిన కష్టంకు కొంతమేరకు లాభం దొరుకుతుంది. ప్రభుత్వం స్పందించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- సిద్ధప్ప, హోటల్ యజమాని, చిన్న పొర్ల.

కనీస సౌకర్యాలు కరువు

- అరకొర వసతుల మధ్య గ్రంథాలయం
- ఏళ్ల తరబడి లైబ్రరీయన్ పోస్ట్ ఖాళీ
- పార్ట్ టైం స్వీపరే గ్రంథాలయానికి దిక్కు





నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని గ్రంథా లయంలో కనీస వసతులు కరువయ్యాయి. దీంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గ్రంథాలయంలో కుర్చీలు, బెంచులు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం గ్రంథ పాలకుడు(లైబ్రరీ అధికారి) పోస్ట్ ఎళ్ల తరబడి ఖాళీగా ఉంది. దీంతో పార్ట్ టైం గా పని చేస్తున్న సీపర్ ఒకరే తానే అధికారి, తానే పార్ట్ టైం స్లీపర్ గా విధులు నిర్వహించే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని గ్రంథాలయం పరిస్థితి ఇలా ఉందని ముక్కున వేలు వేసుకునే పరిస్థితి నెలకొన్నదని పాఠకులు ప్రజలు వాపోతున్నారు. గ్రంథాలయంకు వచ్చి దినపత్రికలు కూర్చుని చదువుకునే పరిస్థితి ఉన్న పాఠకులకు పుస్తకాలు కావలసిన వాటిని పరిశీలించుదామంటే ఏ పుస్తకం ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రంథపాలకుడి పోస్టు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నా.. ప్రభుత్వం నియమించకపోవడం కారణంగా పార్ట్ టైం స్వీపర్‌తోనే గ్రంథం కొనసాగటం పట్ల పాఠకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాపాలకుడు (లైబ్రరియన్) అధికారి లేకపోయిన విషయాన్ని అనేకసార్లు గ్రంథాలయానికి తనిఖీకి వచ్చిన సందర్భంగా అధికారులకు , ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో నేటి వరకు లైబ్రేరియన్ అధికారిని నియమించకపోవడం పట్ల పాఠకులు స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒకప్పుడు ఇప్పుడు గ్రంథాలయం కిక్కిరిసి చదువుకునేందుకు యువకులు, పాఠకులు అధిక సంఖ్యలో వచ్చే వారని ప్రస్తుతం అలాంటి పరిస్థితి కొంత తగ్గిపోయిందని తెలుస్తోంది.

అల్మారీ లేక.. సంచుల్లో పుస్తకాలు

గ్రంథాలయంలో సరిపోయేటంత రెక్స్ అల్మారీలు లేకపోవడంతో గ్రంథాలయానికి వచ్చిన పుస్తకాలను కింద లేదా సంచిలో పెట్టి పరిస్థితి నెలకొంది. ఏ పుస్తకం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడింది. మరో పక్క పుస్తకాలు ఉన్న గదిని తాళం వేసి పెట్టి పరిస్థితి. దీంతో గ్రంథాలయానికి పాఠకులు రావడానికి ఆసక్తి చూపించడం లేదని విమర్శలు లేకపోలేదు. మరోపక్క యువకుల చేతిలో సెల్ ఫోన్‌లు ఉండడంతో ఏ అవసరం ఉన్న సెల్ ఫోన్లు , పుస్తకాలను వెతుకుతున్న పరిస్థితి. దీంతో చదువు కునేందుకు ఎక్కువ శాతం యువకులు గ్రంథాలయానికి రావడం లేదని తెలుస్తోంది.

వెంటనే గ్రంథపాలకుడిని నియమించాలి..

గ్రంథాలయంలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న లైబ్రరియన్ పోస్ట్ (గ్రంథ పాలకుడు) ఉండడంతో పూర్తి స్థాయిలో చూసుకునేవారు కరువైపోయారని, ఇప్పటికైనా ఖాళీగా ఉన్న లైబ్రరీ యన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని పాఠకులు, ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అధిక లాభాల కోసం ఆశపడి ఆన్ లైన్ లో పెట్టుబడి పెట్టకండి, ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరిత మైనదని గ్రహించాలని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు మీకు క్యూ ఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్ లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు, మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని పేర్కొన్నారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారన్నారు. ఆన్‌లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధ పడవద్దు, క్షణికా వేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పాలని, డయల్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూ పన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


గట్టులో..

నవతెలంగాణ - గట్టు

క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని బల్గేర, మాచర్ల గ్రామాల్లోని చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు పాస్టర్ పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బల్గేర గ్రామంలో ఎమ్మెల్యేకి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతి స్థాపన కోసం పుట్టిన మహనీయుడు, శాంతిదూత ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు శత్రువులను మిత్రులుగా మార్చుకుని శాంతి మార్గంలో నడిచారన్నారు. ఆయన అందరికీ ఆదర్శనీయం అని, ప్రేమభావాన్ని, సేవాతత్పరతను , క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని అన్నారు. ఆనందోత్సవాలతో ఈ పర్వదినాన్ని జరుపుకోవాలన్నారు . తనను ఆశీర్వదించి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ఆ ప్రభువుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగం, ప్రజలు , వ్యాపారస్తులు, విద్యా, వైద్య, అన్ని రంగాలలో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామకృష్ణారెడ్డి, నాయకులు మోహన్ గౌడ్, రాజాప్ప గౌడ్ అలీ, సుభాష్, పుల్లారెడ్డి, రామకృష్ణ నాయుడు, రమేష్, నర్సింహులు,ఆనంద్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో.. బీఆర్ఎస్ నాయకులు

మండలంలోని మాచర్ల బలిగేర గ్రామాలలో ప్రపంచంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, శాంతి , సహనం, ప్రేమతో జీవించాలనే మతాలన్నీ చాటిచెప్పాయని బాసుహనుమంతు నాయుడు అన్నారు. బుధవారం పలు గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. అనంతరం, క్రైస్తవ సోదరులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నూరు పాషా , తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్, బాసు గోపాల్, డేవిడ్, మాచర్ల లోకేష్, రాజు, సామేలు, ఇసాక్, మోనేష్, సుందర్ రాజ్, హుసేని, ఆనంద్, తిమ్మప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ధరూరు

మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ప్రపంచంలోనే పెద్ద ఎత్తున జరుపుకున్న పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు పుట్టుకను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల పాస్టర్లు , మాజీ ఎంపీపీ గోవిందు, పేతురు, నర్సిములు, వెంకటన్న, చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ధరూరులో..


గట్టులో..

మూడురోజుల పాటు..

తాగునీటికి అంతరాయం

- మునిసిపల్ కమిషనర్ సునీత



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణానికి తాగునీటి సరఫరాలో మూడు రోజులపాటు డిసెంబర్ 26, 27, 28 తేదీలలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట పట్టణానికి తాగునీరందించే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు పట్టణ శివారులో గల సింగారం చౌరస్తా వద్ద లీకేజీ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ లీకేజీ నివారణకు మరమ్మతుల పనులు మున్సిపల్ ఇంజినీర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనుతున్నాయని అన్నారు. త్వరలో తాగునీటి సరఫరా పునరుద్ధరణకై ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

క్రిస్మస్ పండుగ సంద ర్భంగా మండలంలోని మాచర్ల గ్రామంలో బుధవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గట్టు ఎస్సై కేటీ మల్లేష్ వాలీబాల్ టోర్న మెంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు శక్తిని ఇస్తాయని అన్నారు. క్రీడాకారులు కలిసిమెలిసి ఉండి ఎలాంటి గొడవలకు తావివ్వ కుండా ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వై హను మంతు , ఎంజి నర్సిములు, శివరాజ్ , బుజ్జి , సుందర్రాజు , హుస్సేని, ఆనంద్ , రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.